# ప్రాచీన భారత దేశ నాగరికత

1. బారతదేశ విశిష్ట లక్షణం?
జ. భిన్నత్వంలో ఏకత్వం

2. 'భారతదేశాన్ని' ప్రపంచ సంగ్రహ స్వరూపంగా అభివర్ణించడానికి కారణం?
జ. భౌగోళిక భిన్నత్వం

3. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే 30 భాషల్లో మన దేశంలోని ఎన్ని భాషలు స్థానం సంపాదించాయి?
జ. 9

4. ప్రభుత్వ అంచనాల ప్రకారం మన దేశంలో ఉన్న కులాల సంఖ్య?
జ. 6,748

5. దేశ సమైక్యత, భావ సమైక్యత ఎప్పుడు సాధ్యమవుతుంది?
జ. భాషా సమైక్యత ఉన్నప్పుడు

6. ఏ సంవత్సరంలో జరిపిన తవ్వకాల్లో సింధులోయ నాగరికత బయట పడింది?
జ. క్రీ.శ 1922

7. సింధులోయ నాగరికత కాలంనాటి పట్టణాలైన లోథాల్, ధోల్‌వీరాలు ప్రస్తుతం ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
జ. గుజరాత్

8. హరప్పా నాగరికత ఏ విధమైంది?
జ. పట్టణ నాగరికత

9. మొహంజొదారో, హరప్పా నగరాల్లో రోడ్ల వెడల్పు ఎంత ?
జ. 3 నుంచి 10 మీటర్లు

10. మొహంజొదారోలో పేరెన్నికగన్న నిర్మాణం?

జ. మహాస్నాన వాటిక

11. హరప్పాలో ప్రసిద్ధి చెందిన నిర్మాణం?

జ. ధాన్యాగార భవనం

12. ఎవరి నుంచి రక్షణ కోసం చైనా మహా కుడ్యాన్ని (The great wall of Chaina) నిర్మించారు?

జ. మంగోలియన్ దోపిడీ ముఠాలు

13. హరప్పా ప్రజలకు కుటుంబ యజమాని?

జ. తల్లి

14. సింధు ప్రజలకు తెలియని లోహం?

జ. ఇనుము

15. హరప్పా ప్రజలకు ఏదేశాలతో వ్యాపార, వాణిజ్య సాంస్కృతిక సంబంధాలుండేవి?

జ. ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఇరాక్

16. హరప్పా నాగరికతలో ముఖ్య రేవు పట్టణం?

జ. లోథాల్

17. హరప్పా వాసులు ప్రధానంగా పూజించిన దేవత?

జ. అమ్మతల్లి

18. హరప్పా ప్రజల లిపి?

జ. బొమ్మల లిపి

19. 'సర్పలేఖనం' అంటే?

జ. ఎడమ నుంచి కుడికి, కుడి నుంచి ఎడమకు రాయడం

20. హరప్పా లిపికి ఏదేశాల లిపికి పోలికలున్నాయి?

జ. మెసపటోమియా, ఈజిప్టు

21. సింధు నాగరికత కాలంలోని నగరాలు?

జ. రోపర్(పంజాబ్), బన్సాలీ(హర్యానా), కాళిబంగన్(రాజస్థాన్), రంగాపూర్(గుజరాత్)

22. హరప్పా ప్రజలు ఆరాధించిన పురుష దేవుడు?

జ. పశుపతి

23. హరప్పా ప్రజల ప్రధాన వృత్తి?

జ. వ్యవసాయం

24. ఆర్య నాగరికతను తెలిపే ముఖ్య ఆధారం?

జ. రుగ్వేదం

25. సింధు ప్రజలను 'ద్రావిడులు' అని పిలిచిన వారు?

జ. ఆర్యులు

26. తొలివేద నాగరికత కాలం?

జ. క్రీ.పూ 1500 నుంచి క్రీ.పూ1000 వరకు

27. తొలివేద నాగరికత?

జ. రుగ్వేద నాగరికత

28. వేద భాష?

జ. సంస్కృతం

29. 'దశరాజ యుద్ధం' ఎవరి మధ్య జరిగింది?

జ. ఆర్య తెగల మధ్య

30. అతి ప్రాచీన కాలంలోనే ప్రజాస్వామ్యం వెల్లివిరిసిన గ్రీక్ నగరం?

జ. ఏథెన్స్

31. తొలివేద ఆర్యుల అధిపతి?

జ. రాజన్

SAKSHI

32. ఆర్యులు ప్రధాన ధనంగా వేటిని భావించే వారు?

జ. గోవులు

33. తొలి ఆర్యులకు తెలిసిన లోహాలు?

జ. రాగి, కంచు

34. ఆర్య నాగరికతలో తండ్రిని ఏమని పిలిచేవారు?

జ. గృహపతి

35. 'చాతుర్వర్ణ వ్యవస్థ'లోని మొదటి వర్గం?

జ. బ్రాహ్మణులు

36. ఆర్యుల ప్రధాన వృత్తి?

జ. పశు పోషణ

37. ఆర్యులు మొదట ఎక్కడ స్థిరపడ్డారు?

జ. గంగానది డెల్టాలు

38. ఆర్యుల భాష?

జ. సంస్కృతం

39. మలివేద కాలంనాటి 16 రాజ్యాలను ఏమని పిలుస్తారు?

జ. షోడశ మహాజనపదాలు

40. తొలి ఆర్యులకు తెలిసిన లోహాలు రాగి, కంచు అయితే మలివేద కాల ఆర్యులకు నూతనంగా తెలిసిన లోహం?

జ. ఇనుము

41. యజ్ఞయాగాల ఉపయోగాన్ని ప్రశ్నిస్తూ, వర్ణభేదాన్ని ఖండించింది?

జ. అరణ్యకాలు, ఉపనిషత్తులు

42. వేదకాలంలో వాడుకలో ఉన్న నాణేలు?

జ. కర్షాపనం, శతమానం

SAKSHI

43. మహాభారతాన్ని రచించింది?

జ. వేద వ్యాసుడు

44. వేద కాలంలో ప్రసిద్ధ విద్యాకేంద్రాలు ఎక్కడున్నాయి?

జ. వారణాశి, తక్షశిల

45. సింధూ నాగరికత వెల్లివిరిసిన కాలం?

జ. క్రీ.పూ 3,000 నుంచి క్రీ.పూ 1,500 వరకు

46. ప్రస్తుతం హరప్పా ఎక్కడ ఉంది?

జ. పంజాబ్‌లోని మంటే గోమలి జిల్లాలో

47. భారతదేశంలో ఆర్యులు మొదట ఎక్కడ సంచరించారు?

జ. పంజాబ్ మైదానాల్లోని పచ్చిక బయళ్లలో

48. వేద సాహిత్యాన్ని సృష్టించిన వారు?

జ. ఆర్యులు

49. ద్రావిడులను (సింధు ప్రజలను) ఆర్యులు ఏవిధంగా పరిగణించేవారు?

జ. దాసులుగా

50. భారతదేశంలో ఉత్తర, దక్షిణాది సంస్కృతులు వరుసగా?

జ. ఆర్య, ద్రావిడ సంస్కృతులు

SAKSHI